సంక్షిప్త వార్తలు

■ ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

శావల్యాపురం: ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యత వహించాలని జిల్లా వైద్యాధికారి యం.రవి అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే టీకాలు సక్రమంగా అందేలా వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయనతో పాటు జిల్లా సహాయ వైద్యాధికారి హనుమా కుమార్, వైద్యాధికారి రావిపూడి రమ్య, సూపర్‌వైజర్లు అలవలపూడి ఏడుకొండలు, ఉమాదేవి, స్టాఫ్‌నర్సు బాలిబోయిన లక్ష్మి ప్రసన్న, ప్రమీల ఉన్నారు.

■ పట్టణంలో తాగునీటి సరఫరా నిలిపివేత

నరసరావుపేట: పట్టణంలో రెండుపూటలు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైనుకు రావిపాడు రోడ్డులో లీకులు ఏర్పడ్డాయన్నారు. వాటికి మరమ్మతులు చేసే నిమిత్తం గురువారం సాయంత్రం, శుక్రవారం ఉదయం సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.10వ తేదీ సాయంత్రం నుంచి యథావిధిగా సరఫరా ఉంటుందన్నారు.

■ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి తరలిరండి

చిలకలూరిపేట: డీఆర్‌ఎన్ ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాల, ఎస్‌సీవీఎస్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 13వ తేదీన పసుమర్రులోని కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి తెలిపారు. పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ హాలులో పూర్వ విద్యార్థుల సంఘం నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. రెండు కళాశాలల్లో చదివి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు బోగి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు శీలం నాగేశ్వర రావు, శ్రీరామ్ చలపతిరావు, తోట శ్రీనివాస రావు, గల్లా సాంబశివ రావు, సయ్యద్ వహాబ్, మల్లెల శివనాగేశ్వర రావు, అడపా రవి పాల్గొన్నారు

■ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన బాలయ్య

బొల్లాపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఈపూరు మండలం కొండ్రముట్ల పంచాయతీ శివారు దుస్మాన్‌పేట వద్ద బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెం రైస్‌మిల్లు కాలనీకి చెందిన కడియం బాలయ్య (42) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాలయ్య వినుకొండ నుంచి స్వగ్రామమైన మూగచింతలపాలెంకు ద్విచక్రవాహనంపై వెళ్తూ మాచర్ల నుంచి వినుకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బాలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య మరియమ్మ, ముగ్గురు సంతానం కలరు. బండ్లమోటు ఎస్‌ఐ ఎ.బాలకృష్ణ, ఈపూరు ఏఎస్‌ఐ సాంబయ్యలు భార్య మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉంటే బస్సుని రెగ్యులర్ డ్రైవర్ కాకుండా ఓ ప్రైవేటు వ్యక్తి నడుపుతున్నాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

■ సత్తాచాటిన కొండవీడు యూపీ విద్యార్థులు

యడ్లపాడు: గెలుపోటములు కాదు పోటీల్లో పాల్గొనమే ముఖ్యమన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని నోకో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జీవన్ చెప్పారు. మండల కేంద్రమైన యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నోకో సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేత లెన విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు బహుతులు అందజేశారు. సంస్థ ప్రతినిధులు సుబ్బారావు, నాగేశ్వరరావు, సైదా, స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన, పాఠశాల డైరెక్టర్ పోపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

■ ఘనంగా ధనుర్మాస వేడుకలు



వినుకొండ (నూజెండ్ల): పట్టణంలోని శ్రీనివాసనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా తెల్లవారుజాము నుంచి కుడారై పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత 26 రోజులుగా బ్రహ్మముహూర్తం నుంచి గోదా కృష్ణుని పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, ట్రెజరర్ కాళ్ల రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నజీయర్ స్వామి నిలయంలో...

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి నిలయం నందు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కృష్ణయ్యకు 108 మంది మహిళలతో దీపాలతో హారతులు అందజేశారు. 11వ తేదీన కుడారై ఉత్సవం 108 గంగాళాలతో పాయసంతో నివేదన జరుగుతుందన్నారు. 13న భోగి రోజు గోదా రంగనాథుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సనిశెట్టి సీత, కొల్లిపర రాణి, అచ్యుత లక్ష్మీ కల్యాణి, చండీ రాజ్యలక్ష్మి, అరుణ, సనిశెట్టి వీరాంజనేయులు, ప్రకాష్, గురవయ్య పాల్గొన్నారు.

■ వందరోజుల పని దినాలు కల్పించాలి

డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి



నరసరావుపేట రూరల్: జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిదినాలు కల్పించేలా ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనిచేయాలని డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి తెలిపారు. నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలో నూతనంగా నియమితులైన ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్‌అసిస్టెంట్‌ల విధులు, బాధ్యతలపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కల్పించారు. పనులను గుర్తించి మార్కింగ్ ఇవ్వడం, కొలతలు తీయడంపై శిక్షణను అల్లూరివారిపాలెంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధలింగమూర్తి మాట్లాడుతూ ఫీల్డ్‌అసిస్టెంట్‌లు బాధ్యతగా పని చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. జాబ్ కలిగిన వారికి సగటు వేతనం రూ.300 వచ్చేలా పని కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ హిరాలాల్, ఏపీవో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

■ 11 నుంచి కొత్తపల్లిలో కబడ్డీ లీగ్ పోటీలు

రొంపిచర్ల: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఈ నెల 11వ తేదీ నుంచి గుంటూరు, పల్నాడు జిల్లా స్థాయిలో కబడ్డీ లీగ్ 2025 పోటీలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన టీంలకు ప్రథమ, దితీయ, తృతీయ బహుమతులుగా రూ.15,116లు, రూ.10,116లు, రూ.7,116లు అందించనున్నట్లు తెలిపారు. ఉత్సాహం ఉన్న కబడ్డీ టీమ్‌లు ఈ నెల 10వ తేదీ లోగా తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆర్. నాగార్జున రెడ్డి 9347821011, డి. కిశోర్‌రెడ్డి 8919994611 సంప్రదించాలన్నారు.

■ సీమ పందుల అపహరణ

రొంపిచర్ల: మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో విలువైన 13 సీమ పందులను మంగళవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అచ్చి శివ వెంకటేశ్వర్లు నల్లగార్లపాడు సమీపంలో కొష్టం ఏర్పాటు చేసి సీమ పందులను పెంచుకొని జీవనం సాగిస్తున్నాడు. అయితే ప్రతి రోజు చేస్తున్న విధంగానే రాత్రి కూడా పందులకు దాణ అందించి గేటు కట్టి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో దొంగలు వచ్చి పందులు అరవకుండా వాటిపై మత్తు మందు స్ప్రే చేసి వాహనంలో ఎక్కించుకొని వెళ్లారు. తెల్లవారుజామున లేచి చూడగా పందులు కనబడటేదు. వెంటనే గ్రామస్తులు వెతకటం ప్రారంభించారు. నరసరావుపేటలో ఓ పందితో దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పందుల దొంగతనానికి పాల్పడినట్లు భావిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. పందుల యజమాని అచ్చి శివ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు.





ఎక్కడికీ ప్రయాణం?

ప్రమాదం అంచున ప్రయాణికులు, కూలీలు,విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. మండల కేంద్రం నూజెండ్లలో పలు నిత్యం గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు పొట్టకూటి కోసం మిరప కోత పనులు కోసం ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నారు. దానికితోడు ఆటోల్లో, ట్రాలీ వాహనాల్లో పరిమితికి మించి వాహనాల్లో ఎక్కించి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అలాగే విద్యార్థులు సైతం ఆటోల్లో గత్యంతరం లేక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూలుకు వస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి అధిక లోడు వాహనాలను నియంత్రణ చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

–వినుకొండ(నూజెండ్ల)

పోరాటాలకు మున్సిపల్ కార్మికులు సిద్ధం

- రేపటి నుంచి రిలే నిరాహార దీక్షలు
- జయప్రదం చేయాలంటూ యూనియన్ నాయకుల పిలుపు

నరసరావుపేట: గత సమ్మెకాలపు ఒప్పందాల జీవోల కోసం మున్సిపల్ కార్మికులు పోరాటాలకు సిద్ధమౌతున్నారు. అందులో భాగంగా ఈనెల 10వ తేదీన మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. వీటిని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవాధ్యక్షులు శిలార్‌మసూద్ బుధవారం కోరారు. తమ డిమాండ్ల సాధనకోసం చేసిన 17 రోజుల సమ్మె ముగిసి ఏడాది అవుతుందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియో, దహన సంస్కారాలకు రూ.20 వేలు, ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు, సంక్షేమ పథకాల అమలు, పర్మినెంట్ కార్మికులకు సరండర్ లీవ్‌ల హామీలకు వెంటనే జీవోలు జారీచేయాలని సీఐటీయు డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిందని, ఈ కాలంలో సమ్మెకాలపు ఒప్పందాల జీవోలు జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్‌శాఖా మంత్రి డాక్టర్ పి.నారాయణ, ఉన్నతాధికారులను పలు పర్యాయాలు కలిసి విన్నవించినా స్పందన లేదని అన్నారు. పైగా గత జనవరి 24వ తేదీ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లిన సిఫార్సుల ఫైళ్లను టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే వెనక్కి తిప్పి పంపించిందని అన్నారు. మరలా నేటికీ ఈ ఫైల్స్‌ను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పరిశీలనకు పంపించలేదని అన్నారు. కార్మికుల పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచకుండా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60 ఏళ్లకే బలవంతంగా పదవీ విరమణ చేయిస్తున్నారన్నారు. వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వడంలేదని, ఈ విధానాలను వెంటనే మానుకోవాలని తమ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు సుమారు 12 వేల మంది అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, ఇంటికి అద్దెలు, కరెంట్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో వారి కుటుంబాలు పస్తులతో గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెం.36 ప్రకారం జీతాలు చెల్లించాలని, .మున్సిపాల్టీలలో దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్ కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని, క్లాప్ డ్రైవర్లకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

అవగాహన సదస్సు

శావల్యాపురం: సమాజంలో ఆడపిల్లలు మెరుగైన భవిష్యత్ కోసం కిషోరి వికాసం కార్యక్రమం దోహదపడుతుందని సీడీపీవో ముదివర్తి అనురాధ అన్నారు. బుధవారం మండలంలోని పోట్లూరు గ్రామం అంగన్‌వాడీ సెంటరు నందు కిషోరి వికాసంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు నియంత్రణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు కుప్పం శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ములకలూరులో ఇంటింటి చెత్త సేకరణ



సాక్షి స్పందన

నరసరావుపేట రూరల్: ములకలూరులో బుధవారం ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా చెత్తను సేకరించకపోవడంపై సాక్షిలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఎంపీడీవో టీవీ కృష్ణ కుమారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ఎస్.రామసీత, సర్పంచ్ ఏసుదయ గ్రామంలో పర్యటించారు. మసీదు సెంటర్‌లో క్లాప్‌మిత్రాలు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. ప్రతి రోజు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పారిశుద్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

సదస్సు అర్జీల పరిష్కారంపై సమీక్ష



నరసరావుపేట: రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చొరవపై జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సమీక్షించారు. బుధవారం కలెక్టరేట్‌లోని శ్రీ గుర్రం జాషువా మీటింగ్‌హాల్లో సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ఏ మేరకు చేశారనే దానిపై వెరిఫై చేశారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దారులు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, మండల ఆర్.ఐలు సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

జిల్లా వైద్యాధికారి బి. రవి



బొల్లాపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి బి. రవి బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బందితో పీహెచ్‌సీలోని సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఫిర్యాదు మేరకు పీహెచ్‌సీని సందర్శించి తనిఖీ చేయడం జరిగిందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం, నీటి సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలను పరిశీలించినట్లు తెలిపారు. వైద్యులకు, సిబ్బందికి విధి నిర్వహణ గురించి దిశ నిర్దేశం చేసి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి పి. శంకరనారాయణ, వైద్యులు ఎం.సాయివినూత్న, సిబ్బంది ఉన్నారు.



వ్యాపారాలకు పెట్టని కోట చిలకలూరిపేట



చిలకలూరిపేట పట్టణం ఏరియల్ వ్యూ



బైపాస్ రోడ్డు

- విద్య,వైద్య రంగాలతోపాటు కళలకు ప్రసిద్ధి
- నూతన బైపాస్ రాకతో ట్రాఫిక్ సమస్యకు చెక్
- 38 వార్డులకు మునిసిపల్ సేవలు

చిలకలూరిపేట: వ్యాపారాలకు పెట్టని కోటలా చిలకలూరిపేట పట్టణం దినదినాభివృద్ధి చెందుతోంది. చెన్నై -కోల్‌కత్తా 16 నంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా పట్టణం విస్తరించి ఉంటుంది. జాతీయ రహదారి ఇరుపక్కలా విస్తరించి ఉన్న కాటన్, టుబాకో పరిశ్రమల కారణంగా చిలకలూరిపేటకు కాటో(కాటన్, టుబాకో) సిటీగా పేరుగడించింది. ఈ కారణంగానే గతంలో పురుషోత్తమపట్నం శివారుగా పేరు పొందిన చిలకలూరిపేట పట్టణం ఆ తదుపరి అభివృద్ధిలో భాగంగా పురుషోత్తమపట్నాన్ని సైతం పట్టణంలో ఒక భాగం చేసుకుంది. విద్య, వైద్య, వ్యాపార రంగాలతో పాటు కళలకు కణాచిగా గుర్తింపు పొందింది. తొలినాళ్లలో చిలకలూరిపాడుగా పేరు కలిగి ఉన్నప్పటికీ అనంతర కాలంలో చిలకలూరిపేటగా రూపాంతరం చెందింది. మొఘలాయి సామంతులైన ఆసఫ్‌జాయి వంశీయులచే నియమించబడిన రాజామానూరి వంశీయులైన జమీందారుల ఏలుబడిలో 1707 నుంచి 1845 వరకు ఈ ప్రాంతం ఉండేది. అనంతరం బ్రిటీషర్ల పాలన, వారి నుంచి విముక్తి పొందాక పంచాయతీగా ఉన్న చిలకలూరిపేట 1964 జనవరి 30వ తేదీన మున్సిపాలిటీగా ఆవిర్భవించగా 1967లో తొలిసారిగా పురపాలక సంఘ ఎన్నికలు జరిగాయి. 1980 ఏప్రిల్ 28వ తేదీన సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యింది. 2001 మే 18 తేదీన గ్రేడ్–1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ పొందింది. 2021కి ముందు 34 వార్డులుగా ఉన్న మున్సిపాలిటీ ఆ ఏడాది వైఎస్సార్ సీపీ పాలనలో గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాలు పురపాలక సంఘంలో విలీనం కావడంతో 38 వార్డులకు విస్తరించింది. విలీన గ్రామాలతో కలిపి సుమారు 1,60,000 జనాభా ఉంటుందని అంచనా.

కళలకు కాణాచి...



పట్టణంలోని గడియార స్తంభం

కళలు, సాంస్కృతిక పట్టణంలో కళాపరిషకాలు ప్రదర్శించలయం వంటి సంస్థ నాట్యం, జానపద నృత్య ప్రదర్శనలు జరుగుతుంటాయి. నాద స్వరానికి చిలకలూరిపేట పట్టణం ప్రఖ్యాతి గాంచింది. నాదబ్రహ్మ షేక్ చినపీరుసాహెబ్ వంశీకులైన పద్మశ్రీ డాక్టర్ షేక్ చినమౌలా సాహెబ్‌తో పాటు నేటి తరానికి చెందిన నాదద్వయం పద్మశ్రీ షేక్ మహబూబ్ సుభాని, షేక్ కాలేషాబి వంటి వారు ఎంతో పేరు ప్రతిష్ఠలు సంపాదించి దేశ విదేశాల్లో ప్రఖ్యాతి గాంచారు. రంగానికి ఇక్కడ పెద్ద పీట. తెల ద్వారా వేలాది నాటబడుతుండేవి. కళానిలతో కూచిపూడి, భరత

విద్య, వ్యాపార కేంద్రం

పట్టణం విద్య, వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతోంది. పట్టణంలో ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థలు ఉండటంతో పరిసర గ్రామాల విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసానికి వస్తుంటారు. ప్రకాశం జిల్లాకు చిలకలూరిపేట పట్టణం సరిహద్దుగా ఉండటంతో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు ప్రకాశం జిల్లా పలు గ్రామాల ప్రాంతాల ప్రజలకు వైద్య కేంద్రంగా సేవలందిస్తోంది. పలు ప్రైవేటు ఆసుపత్రులతో పాటు 100 పడకల ప్రభుత్వ ఏరియా వైద్యశాల పట్టణంలో ఉన్నాయి. బంగారు ఆభరణాల దుకాణాలు, వస్త్ర దుకాణాలు, విస్తరించి ఉంటాయి. ఇక బాణాసంచా హోల్‌సేల్ వ్యాపారానికి చిలకలూరిపేట ఎంతో ప్రఖ్యాతి గాంచింది. రాష్ట్రంలోనే జీపుల పరిశ్రమకు చిలకలూరిపేట పెట్టింది పేరు. గతంలో పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యకు సైతం ఇటీవల బైపాస్ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఆ సమస్యకు కూడా పరిష్కారం లభించింది. ముఖ్యంగా జాతీయ రహదారిపై పట్టణం విస్తరించి ఉన్న నేపథ్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.





















